




# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

శనివారం 2, నవంబరు 2024








### దీపావళి కానుకగా పండుగ వాతావరణంలో

# దీపం-2 కార్యక్రమం

**జిల్లాలో లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖా మంత్రి**

**మహిళల సేవలో దీపం-2 పథక.. దీపం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుంది**

**లక్షలాది మంది మహిళల కళ్ళల్లో సంతోషం చూడడానికి దీపం-2 పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు**

**తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు పంపిణీ, తద్వారా ప్రతీ లబ్ధిదారునికి సం.రానికి రూ. 2,600 లబ్ధి జరుగుతుంది : చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి**



గుడిపాల,నవంబరు 01: దీపం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణా, యువజన %డ% క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలం జెడ్ పి హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో దీపం-2 కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా పండుగ వాతావరణంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణా, యువజన %డ% క్రీడల శాఖా మంత్రి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, జీడి నెల్లూరు,పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్,డా.వి.ఎం. థామస్,కలికిరి మురళీ మోహన్ లతో కలసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో మహిళలను ఉద్దేశించి ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ..

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ ఒక్కొక్కటిగా ఇస్తున్నారని, వాటిలో భాగంగానే నేడు శుక్రవారం దీపావళి పర్వదినాన లక్షలాది మంది మహిళల కళ్ళల్లో సంతోషం చూడడానికి దీపం-2 పథకాన్ని నిర్వహించడం జరిగిందని, దీపం సృష్టికర్త చంద్రబాబు నాయుడు గారని, కట్టెల పొయ్యి మీద వంటలు చేసుకొనే మహిళల వారి భాదను అర్థం చేసుకొని 1990 సంవత్సరం లోనే దీపం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.లక్షలాది కుటుంబాల్లో వెలుగునిచ్చిన ప్రదాత ఆయన అని కొనియాడారు.ఇప్పుడు దీపం-2 పథకం తీసుకు రావడం,రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు దారులకు ఈ పథకం వర్తిస్తుందని, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి సంవత్సరమునకు 3 సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని,ఈ కార్యక్రమము ద్వారా ప్రతీ తెల్ల రేషన్ కార్డు దారులకు ఏడాది కి రూ. 2,600 లబ్ధి జరుగుతుందని తెలిపారు. ప్రతీ పేద కుటుంబాలలో సంక్షేమ పథకాలు వస్తున్నాయని అందులో రూ. 4000 పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు, ఉచిత ఇసుక, మెగా డి ఎస్ సి ని నిర్వహణలో 16,500 ఉద్యోగాలకు శ్రీకారం చుట్టామన్నారు.

చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి ఉన్న అనుభవంతో అనేక సంస్థలను తీసుకొని వచ్చి చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు పోర్టులు, కంపెనీలు ఏర్పాటు పై కృషి చేస్తున్నారని తెలిపారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నేడు దీపావళి కానుకగా పేద మహిళలకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇచ్చే కార్యక్రమమునకు శ్రీకారం చూట్టామన్నారు.

పూతలపట్టు శాసన సభ్యులు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధముగా సూపర్ సిక్స్ అమలు చేస్తామని మాటివ్వడం జరిగిందని, పేద ప్రజల నిత్య జీవితంలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తామని మాటివ్వడం జరిగిందని,అందులో భాగంగా ఈ రోజు ఉచిత సిలిండర్ పథకానికి శ్రీకారం చుట్టారని, ఇచ్చిన మాట ప్రకారం,ఆడిన మాట తప్పకుండా గెలిచిన వెంటనే సూపర్ సిక్స్ లో ఒకటైన పెన్షన్లు పెంపును మూడు నెలల బకాయిలతో కలిపి లబ్ధిదారులకు అందించామని తెలిపారు. ఒకవేళ 1వ తేదీ ప్రభుత్వ సెలవు దినము అయితే 31 వ తేదీ రోజునే వారికి పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రంలో సంక్షేమమనేది మొదలయ్యిందే నందమూరి తారక రామారావు దగ్గరి నుండే అని కొనియాడారు. ఈ రోజు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత సిలిండర్ పథకానికి శ్రీకారం చుట్టారని, అదే విదంగా ఇచ్చిన మాట ప్రకారం జనవరి నెలలో విధ్యార్థుల తల్లిదండ్రులకు తల్లికి వందనం పేరుతో రూ. 15,000 అందించబోతున్నామన్నారు.

గంగాధర నెల్లూరు(జీ డి నెల్లూరు) శాసన సభ్యులు మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ లో భాగమైనటువంటి ఉచిత సిలిండర్లు పంపిణీకి శ్రీకారం చుట్టారని, గౌ. ముఖ్యమంత్రి గారు సీ ఎం పదవి చేపట్టిన తరువాత మొట్టమొదటి సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఫైలు పైన పెట్టారని, చంద్రబాబు నాయుడు గారు ఎలాగైతే రాష్ట్ర అభివృద్ధిని తీసుకెళతారో అలాగే జిల్లా లోని ప్రతీ ఎం ఎల్ ఏ లమైన మేము వారి అభివృద్ధి మార్గంలో

3లో



### జిల్లాలో పండుగ వాతావరణంలో జరిగిన నవంబర్ నెలకు సంబందించిన

## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ

**జిల్లాలో 2,65,488 మంది లబ్ధిదారులకు సుమారు రూ.112.37 కోట్లు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేపట్టాం: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతిటౌన్, నవంబర్ 01,మనం ప్రతినిధి : జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నేడు శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగిందని ఉదయం 6గం.ల నుండి పెన్షన్ల పంపిణీ ప్రారంభించి జిల్లాలో 2,65,488 మందికి 5295 మంది సచివాలయ సిబ్బంది ద్వారా రూ.112.37 కోట్ల పంపిణీకి చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్యం, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, %ఎ×ఎ% వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు మరియు డప్పు కళాకారులకు రూ.3,000/- ల నుండి రూ.4,000/- వరకు పెంచడమైనది. అలాగే వికలాంగుల పెన్షన్ లు రూ.3,000/- ల నుండి రూ.6,000/- వరకు పెంచడమైనది. %ఐవీనూ% పెన్షన్ లు రూ.5,000/- ల నుండి రూ.10,000/- వరకు పెంచడమైనది. ఇందులో శాశ్వత వికలాంగులకు రూ.5,000/- ల నుండి రూ.15,000/- వరకు పెంచడం జరిగిందని అందులో భాగంగా ప్రతి నెలా 1 వ తేదీన సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల ఇంటి వద్దకే పించన్ పంపిణీ చేయడం జరుగుతోందని అధికారులు బాగా పనిచేశారని తెలిపారు. ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి తమ పరిధిలోని లబ్ధిదారులకు నేడు వంద శాతం పించన్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా పించన్ అందుకున్న లబ్ధిదారులు 1 వ తేదీన క్రమం తప్పకుండా పించన్ అందుతోందని ఆలస్యం లేకుండా పెన్షన్ పంపిణీ చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

నేడు పలు నియోజకవర్గాలలో ఎమ్మెల్యే లు, ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బందితో కలిసి ఉదయం నుండి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2,65,488 మంది లబ్ధిదారులకు సుమారు రూ.112.37 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టామని అన్నారు. ఏదేని కారణం చేత పెన్షన్ల నేడు తీసుకోలేని వారికి నవంబర్ 2 వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని, తప్పకుండా వారు వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.

## మహిళాపక్షపాతి ప్రభుత్వం మాది

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**మహిళా సాధికారిత మా లక్ష్యం: కమిషనర్ ఎన్.మౌర్య**



5లో



## వేమిరెడ్డి దంపతులచే కార్తీక మాస లక్ష దీపోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ

**నవంబర్ 8 నుంచి 10 దాకా నెల్లూరు నగరంలో ధార్మిక సంబరాలు.**

**కుటుంబ సమేతంగా విచ్చేసి సర్వేశ్వరుడి ఆశీస్సులు అందుకోండి**

**వేమిరెడ్డి దంపతులు**

నెల్లూరు, మనం న్యూస్ : పవిత్ర కార్తీక మాసం సందర్భంగా నెల్లూరు వి ఆర్ సి మైదానంలో నిర్వహించే లక్ష దీపోత్సవ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను వేమిరెడ్డి దంపతులు ఆవిష్కరించారు. వేలాదిగా భక్త జనులు పాల్గొనే లక్ష దీపోత్సవం నవంబర్ నెల 8 తేదీ నుంచి 10 తేదీ వరకు కొనసాగనుంది. నెల్లూరు నగరంలోని మాగుంట లే అవుట్ నందు గల విపిఆర్ నివాసంలో నిర్వహించిన బ్రోచర్ ఆవిష్కరణ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు కొనసాగే ఈ లక్ష దీపోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని శివ పార్వతుల ఆశీస్సులు అందుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్షదీపోత్సవ కమిటి కార్యవర్గ సభ్యులు కంజర్ల భాస్కర్ శర్మ, ఆమంచర్ల వెంకట ప్రభాకర్ రావు, గంధం సునీల్ కుమార్, ఆశం విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

## హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**




5లో

# గ్యాస్ సిలిండర్లు పంపిణీలో ఎమ్మెల్యే వినూత్న రీతి







**అర్హులైన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు**

**దీపం 2.0 కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

కావలి, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత సిలిండర్లు పంపిణీ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఓ మహిళా గృహంలో వినూత్న రీతిలో స్టవ్ వెలిగించి చాయ్ పెట్టి అందరికీ తాగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తు వస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల కార్యక్రమాన్ని ఆర్డీవో వంశీకృష్ణ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్యాస్ సిలిండర్ల వాహనాలకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఓ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సిలిండర్ అందజేసి, గ్యాస్ స్టవ్ వెలిగించి టీ పెట్టి ఎమ్మెల్యే అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఎక్కువ మెజార్టీ ఇచ్చిన ఈ ఊరు సాధక బాధలు, సమస్యలు తెలుసుకోవడానికి ఈ గ్రామంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. దీపావళి సందర్భంగా దీపం 2.0 కింద ఉచిత గ్యాస్ ఇవ్వడం మహిళల పట్ల చంద్రబాబుకు ఉన్న మమకారానికి నిదర్శనం అని అన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టటానికి చంద్రబాబు ఒకవైపు నిరంతరం కృషి చేస్తూ, మరోవైపు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉన్నారని

7లో

# త్వరలో రూ. వెయ్యికే ఇసుక: మంత్రి నారాయణ

**ధీనదయాళ్ నగర్‌లో లబ్ధిదారులకి పెన్షన్లు పంపిణీ**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్) ప్రతీ నెలా 1వతేదీనే రాష్ట్రంలో 65 లక్షల మందికే ఫించన్లు అందచేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 3వ డివిజన్ ధీనదయాళ్ నగర్‌లో నవంబరు 1వతేదీ ఫించన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని... లబ్ధిదారులకి ఇంటికెళ్లి ఫించన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతీ నెలా 1వతేదీనే రాష్ట్రంలో 65 లక్షల మందికే ఫించన్లు అందచేస్తున్న ఘనట సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి...రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయిందని మండిపడ్డారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే సూపర్ సిక్స్ ని అమలు

5లో



# మహిళలకు భరోసా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం. మేకల తిరుమలరెడ్డి

రామచంద్రపురం: రాష్ట్రంలోని మహిళలందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రవేశపెట్టి భరోసా కల్పించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కుప్పం బాదూరు లో రేణింతల హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నందు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, మహిళల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలతోనే స్వర్ణ యుగం కానందున్నారు. తహసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ మార్చి 31 లోగా ఫేస్=1 లో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాని



దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపీడీవో ఇందిరా మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోగా లబ్ధిదారుల ఖాతాలోకి ప్రభుత్వం నగదును జమ చేస్తున్నారు. డిప్యూటీ తహసిల్దార్ అన్వర్ భాష మాట్లాడుతూ 82% మంది లబ్దారులు ఈకేవైసీ చేసుకున్నారని, మిగిలిన 18 శాతం మంది త్వరితగతిన ఈ కేవైసీ చేసుకొని ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి ఎన్ చిన్నబాబు, సి జనార్దన్ చౌదరి, కే నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్ బి ధనుంజయులు, మహేష్ నాయుడు, సురేందర్ నాయుడు, కోటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, దినేష్ నాయుడు, రాజేంద్ర, శేఖర్ నాయుడు, అధికారులు కృష్ణమ్మ, రాజశేఖర్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.





# మహిళల దైనందిన జీవితాలలో వెలుగులు నింపటానికే దీపం-2

**మహిళలకు దీపం.2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం...**

**ఎమ్మెల్యే పులివర్తి నాని గారికి ఘన స్వాగతం పలికిన మహిళలు, నాయకులు, కార్యకర్తలు...**

**దీపం పథకం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్ గారు... పాకాల మండలం**

మహిళల దయనిందిన జీవితాలలో వెలుగులు నింపటానికి దీపం...2 పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాకాల మండలం, దామలచెరువు పంచాయితీలో తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే నాని దీపం -2 మొదటి ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని గారికి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గారికి నాయకులు, మహిళలు, యువత అపూర్వ స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుం భంతో అడుగడుగున హారతులు పడుతూ సభా వేదికకు అతిధులను ఆహ్వానించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభా వేదిక వద్ద ప్రజల నుండి ఎమ్మెల్యే నాని వినతులు స్వీకరించారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉమ్మడి మేనిఫెస్టో "సూపర్ సిక్స్" పథకంలో పొందుపరిచిన విధంగా మహిళలకు మూడు ఎల్పిజి సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడానికి పెద్దాయన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు శుక్రవారం శ్రీకాకుళంలో శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో కూడా సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో సుమారు 66 వేల మంది లబ్దిదారులకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజలకు అందిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అప్పుల కుంపటిని మిగిల్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. ఎవరికి ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ పొందటానికి ప్రతి ఒక్కరు ఖచ్చితంగా గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఇకేవైసి చేసుకోవాలన్నరు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలలో విడతల వారీగా అమలు చేయడానికి పూనుకున్నదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని నిత్యం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. పాకాల మండలంలో సుమారు 16 వేల 126 మంది లబ్ధిదారులకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరిగుతున్నదని వివరించారు. సంవత్సరంలో మూడు విడతల్లో లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. శ్రీకాకుళంలోని ఇచ్చాపురం నుండి కుప్పం వరకు రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ నాడు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నరు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పైన లబ్ధిదారుల నుండి ఎటువంటి ఫిర్యాదు వచ్చినా కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టరు తెలిపారు. కొంతమంది మహిళలకు ఉచిత సిలిండర్ లను ఎమ్మెల్యేతో కలిసి జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం గ్యాస్ సరఫరా వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, యువత, మహిళలు, ఉచిత సిలిండర్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు

# పెన్షన్లు అందించిన ఇంచార్జ్ మంత్రి

**చిత్తూరు జిల్లా ఒక రోజు పర్యటన లో భాగంగా జిల్లా కు విచ్చేసిన చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండి పల్లి రాం ప్రసాద్ రెడ్డి గారికి ఘన స్వాగతం...**

శుక్రవారం జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా చిత్తూరు నియోజక నియోజకవర్గం, చిత్తూరు డివిజన్ పరిధిలోని 12వ వార్డు స్థానిక 190-రామాపురం లోఎన్టీఆర్ భరోసా ఫించన్ లబ్ధిదారులకు పెన్షన్ల ను పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి... లబ్ధిదారులను చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లు అందజేసిన ఇన్చార్జి మంత్రి జిల్లాకు విచ్చేసిన ఇంచార్జి మంత్రివర్యులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్



తదితరులు మంత్రి వెంట నగర మేయర్ అముద,మాజీ ఎం ఎల్ సి,మేయర్ లు దొరబాబు, కఠారి హేమలత లు తదితరులు కలరు.

వీరితో పాటు జెడ్పి సీఈఓ రవికుమార్ నాయుడు నగర పాలక కమీషనర్ నరసింహ ప్రసాద్, సంబంధిత అధికారులు, నాయకులు వసంత కుమార్,బాలాజీ, సేటు, బాబు పాల్గొన్నారు..

నవంబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధి దారుల ఇంటి వద్ద కే సచివాలయ సిబ్బంది ద్వారా నవంబర్ 1 వ తేదీన ఉ .6 గం.ల నుండి పెన్షన్ లు పంపిణీ ప్రారంభం...

జిల్లాలో నవంబర్ నెలలో 2,68,820 మందికి సుమారు రూ.113.43 కోట్లు పంపిణీ చేయనున్నారు..

## "ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం" ను దీపావళి కానుకగా

# శ్రీ కాకుళం జిల్లా ఇచ్ఛా పురం నుండి లాంఛనంగా ప్రారంభించారు





రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన "ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం" ను దీపావళి కానుక గా శ్రీ కాకుళం జిల్లా ఇచ్ఛా పురం నుండి లాంఛనంగా ప్రారంభించారు.

ఎన్నికల హామీ ల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం లో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.... ఈ కార్యక్రమానికి సంబంధించి చిత్తూరు జిల్లా లో జిల్లా స్థాయి కార్యక్రమం చిత్తూరు నియోజక వర్గం,గుడిపాల మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏర్పాటు చేయగా.... ముఖ్య అతిధి గా జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచ్చేయగా... జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు,జీడి నెల్లూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్,డా.వి.ఎం. థామస్,కలికిరి మురళీ మోహన్, తదితరులు పాల్గొన్నారు...

జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రవాణా శాఖ మంత్రి కి పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికిన మహిళలు...

ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన తో ప్రారంభం కాగా, అనంతరం దివంగత రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నకుమాజీ ఎమ్మెల్సీ,ఎం ఎల్ ఏలు, మేయర్, దొరబాబు,ఎ.ఎస్.మనోహర్, గాంధీ,కఠారి హేమలత, అధికారులు జడ్పీ సి ఈ ఓ రవి కుమార్ నాయుడు,చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు,డి ఎస్ ఓ శంకరన్,గుడిపాల తహసీల్దార్, ఎం పి డి ఓ చంద్ర శేఖర్ రెడ్డి, శివరాజ్,నాయకులుసి.ఆర్. రాజన్,కోదండయ్య,అట్లూరి శ్రీనివాసులు,హేమాద్రి నాయుడు, మోహన్ రాజ్, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు

మహిళల సేవలో దీపం -2

ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లో భాగంగా దీపం- 2 పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాది కి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల ను ప్రభుత్వం పేద ప్రజలకు అందించనున్నది. ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకొనే లబ్ధి దారులకు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు 48 గంటల్లో జమకానున్నది .

ఈ పథకం కింద 2024-25 సంబంధించి ఉచిత గ్యాస్ రీ -ఫిల్లింగ్ పొందేందుకు మార్చి 31, 2025 వరకు లబ్ధిదారులు నమోదు చేసుకోవచ్చు.. ఆందోళన చెందవలసిన అవసరం లేదు..

జిల్లా లో మొత్తం5,43,202 తెల్ల రేషన్ కార్డులు ఉండగా...జిల్లా లో ఇప్పటి వరకు దీపం కనెక్షన్లు 2,44,546, ఉజ్వల్ కనెక్షన్లు 12,268 మొత్తం ఎల్పిజి కనెక్షన్స్ 5,80,297,47 గ్యాస్ ఏజెన్సీలు కలవు.



## ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

చౌడేపల్లి నవంబర్ 1 మనం న్యూస్: ఎన్డీఏ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ లోని దీపం-2 ఉచిత సిలిండర్ పథకాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ప్రారంభించారు శుక్రవారం స్థానిక శబరీష్ గ్యాస్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద సిలిండర్లను మహిళలకు పంపిణీ చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో మరిన్ని పథకాలు ప్రవేశపడతారన్నారు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని( దీపం 2 పథకాన్ని ) మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు తాసిల్దార్ హనుమంతు నాయక్ ప్రసంగిస్తూ మండలంలో 24 వేల మంది గ్యాస్ వినియోగదారులు ఉన్నారని ఇప్పటివరకు దాదాపు 19 వేల మంది అర్హత పొందాలని మిగిలినవి అర్హత పొందుతారని ఏదైనా సందేహాలు ఉంటే తనకు తెలియజేయాలని కోరారు శబరి గ్యాస్ ఏజెన్సీస్ అధినేత విజలాపురం మోహన్ బాబు ప్రసంగిస్తూ అర్హత గల వారందరికీ ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ సిలిండర్ వర్తిస్తుందన్నారు గ్యాస్ వినియోగదారుల్లో ఎవరైనా మరణించి ఉంటే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తో పాటు మరణ ధ్రువీకరణ పత్రాన్ని తీసుకుని వస్తే వారి కుటుంబంలోని మరొకరికి మార్చడం జరుగుతుందని అదేవిధంగా ఉచిత సిలిండర్ వర్తింప చేస్తామన్నారు అనంతరం గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ వివరాలను వినియోగదారులకు వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పూల చంద్రమౌళి వేలూరు సుబ్రహ్మణ్యం వెంకటరమణ బోయకొండ సుబ్బు ప్రభాకర్ మునిరాజా కుమార్ రెడ్డి టిడిపి సోషల్ మీడియా కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం సంద్భంగా గ్రామ సభ



శాంతిపురం మండలం నవంబర్ 1 మనం న్యూస్: నవంబర్ 1 వ తేదిన పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా 64 గ్రామ పంచాయతీ,కారుముట్ల గ్రామము నందు రచ్చబండ పై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏపీకే కుమార్ మాట్లాడుతు గ్రామాలలో ఎస్సీ మరియు ఎస్టీ అస్పృశ్యత, అత్యాచార నిర్మూలన మరియు గ్రామాలలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంబంధించి ముఖ్య అవసరాలను పరిష్కరించుటకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నది అన్నారు. గ్రామాలలో సిమెంట్ రోడ్లు, త్రాగు నీరు, వీది ధీపాలు, ఎస్సీ మరియు ఎస్టీ స్మశానమునకు దారి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. ఈ సమావేశమునకు, డిప్యూటి తాశిల్దార్, బి.కౌలేష్, రాళ్ళ బూదుగూరు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ఉషారాణి, మండల స్థాయి అధికారులు, 64 గ్రామ పంచాయితీ కార్యదర్శి, వి.ఆర్.ఓ, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాయి బాలాజీ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో దీపం 2 స్కీమ్ ప్రారంభం.




చంద్రగిరి, నవంబర్ 1, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంవత్సరానికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు పథకం. సూపర్ సిక్స్ లో ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో అక్టోబర్ 31 నుండి దీపం 2 కనెక్షన్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక పాతపేట శ్రీ మూలస్థాన ఎల్లమ్మ గుడి వీధిలో శ్రీ సాయి బాలాజీ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ లో దీపం 2 కనెక్షన్ తీసుకున్న అభ్యర్థులకు తహశీల్దారు శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో శేఖర్ చేతుల మీదుగా హెచ్పీ గ్యాస్ సిలిండర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర సాయి అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డ్ మెంబెర్ మర్యాదపూర్వకంగా కలిసిన కళ్యాణ్ ఫౌండేషన్ అధినేత



కుప్పం నవంబర్ 1 మనం న్యూస్: కుప్పం సంబంధించి టిటిడి బోర్డు సభ్యులు గా నియమితులు అయిన శాంతారాం గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ చీఫ్ డా.ఎం.పవన్ కళ్యాణ్ .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయనప్ప, ఉప సర్పంచ్ భాస్కర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారూ

## శివుని సేవలో పాల్గొన్న గుజరాత్ హై కోర్టు న్యాయమూర్తి



శ్రీకాళహస్తి, నవంబర్ 01,మనం న్యూస్.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో శుక్రవారం గుజరాత్ హైకోర్టు జడ్జి .మనవేంద్రనాథ్ రాయ్ పాల్గొన్నారు.వారికి దేవస్థానం ఏఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికను బహుకరించారు.





## శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో వైభవంగా కేదారి గౌరీ వ్రతం

కానిపాకం నంబర్ ఒకటి మనం న్యూస్.శ్రీ స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు ఈరోజు దీపావళి సందర్భంగా ఉదయం నుండి శ్రీ కేదారి గౌరీ వ్రతము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ వ్రతము నందు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తిరాయ్



కాణిపాకం నవంబర్ 1 మనం న్యూస్. శ్రీ స్వామి వారిని దర్శించుకున్న గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ మానవేంద్రనాథ్ రాయ్ గారు, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, కాణిపాకం ఎస్,ఐ చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా కేదారి వ్రతం



చౌడేపల్లి నవంబర్ 1 మనం న్యూస్: మండల వ్యాప్తంగా కేదారి నోముల వ్రతాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు మండలంలోని లదిగం జలకన్టేశ్వరాలయం పుదిపట్ల పంచలింగాల ఆలయం స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయం గోసల కురపల్లి శరవరాయ స్వామి ఆలయం తో పాటు పలు దేవాలయాల్లో భక్తులు ఉదయాన్నే చేరుకొని కేదారి గౌరీ నోముల వ్రతాన్ని ఆచరించారు అమావాస్య నోములు నోచుకునే భక్తులు పండితుల సమక్షంలో అతనితో వైభవంగా జరుపుకున్నారు స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ప్రధానార్చకులు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ స్వామి సుబ్బు స్వాములు వ్రత మహత్యం తెలిపి విశేష పూజలు నిర్వహించారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116 లక్ష విరాళం



కాణిపాకం నవంబర్ 1 మనం న్యూస్.శ్రీ స్వామివారి నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం - 1,00,116/- రూపాయలు (డి.డి) దాత - శ్రీ మనోహర గారు, వారి కుటుంబ సభ్యులు తిరుపతి వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన సూపర్డెంట్ కోదండపాణి, సి ఎఫ్ ఓ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## గంగాభవానికి రాహుకాల అభిషేకం

చౌడేపల్లి నవంబర్ 1 మనం న్యూస్:శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన రాహుకాల అభిషేకానికి విశేష స్పందన లభించింది తెల్లవారుజామునే ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ గావించారు అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అమ్మవారికి రాహుకాల అభిషేకం నిర్వహించారు అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు అన్నదానానికి పలమనేరు నవీన్ కుమార్ అతని మిత్ర బృందం కూరగాయలను విరాళంగా అందించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు



# తిరుపతి జిల్లాకు విచ్చేయనున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

**రైల్వే శాఖ పై ఆన్ ది స్పాట్ స్టడి టూర్ నిమిత్తం తిరుపతి జిల్లాకు రెండు రోజుల పర్యటనకు విచ్చేయనున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందానికి సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి : డిఆర్ఓ నరసింహులు**



తిరుపతిటౌన్, నవంబర్ 01,మనం ప్రతినిధి : రైల్వే శాఖ పై ఆన్ ది స్పాట్ స్టడి టూర్ నిమిత్తం రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు విచ్చేయనున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందానికి సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని డిఆర్ఓ నరసింహులు పేర్కొన్నారు.

రైల్వే శాఖ పై స్టడి టూర్ నిమిత్తం ఈ నెల 3 వ తేది తిరుపతి జిల్లాకు చేరుకుంటున్న ఎం.పి రమేష్ సారథ్యంలో వస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందానికి ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వం ఉండరాదని డిఆర్ఓ నరసింహులు అధికారులకు సూచించారు.

నేటి శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని విసి హాల్ నందు సదరు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటనకు సంబంధించిన సమన్వయ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించి వారు మాట్లాడుతూ రైల్వే శాఖ పై ఆన్ ది స్పాట్ స్టడి టూర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎంపీల బృందం దురంతో ఎక్స్ప్రెస్ లో ఆదివారం సాయంత్రం 4.40 గం.లకు ఈ నెల 3 వ తేదిన రేణిగుంట రైల్వే స్టేషన్ చేరుకుని రాత్రి తిరుపతి తాజ్ హోటల్ నందు బస చేయనున్నారని తెలిపారు. 4 వ తేదిన ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వేస్ జీఎం గారితో తాజ్ హోటల్ నందు సమావేశమై ప్రజలకు రైల్వే స్టేషన్ల నందు మెరుగైన సదుపాయాల కల్పనపై చర్చించి, మధ్యాహ్నం 3 గం.లకు తిరుపతి రైల్వే స్టేషన్ చేరుకుని రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై ఆన్ ది స్పాట్ విజిట్ చేసి సందర్శించి స్టేషన్ డైరెక్టర్ తదితర అధికారులతో సమీక్షించి రాత్రి 7.45 గంలకు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణం కానున్నారని, ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వం లేకుండా పగడ్బంధీగా ఉండాలని డి.ఆర్. ఓ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో ఆర్.డి.ఓ తిరుపతి రామ్మోహన్, డిఎంహెచ్ఓ శ్రీహరి, సూపరింటెండెంట్ రుయా ఆసుపత్రి రవి ప్రభు, డిసిహెచ్ఎస్ ఆనందమూర్తి ప్రోటోకాల్ తహసీల్దార్ కుప్పయ్య, రైల్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలగుంటలో అట్ట హాసంగా నరకచదుర్ధశి వేడుకలు..!





**ప్రత్యేక ఆకర్షణగా టపాసుల నరకాసురుని దహనం**

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి**

చంద్రగిరి, నవంబర్ 1,మనం న్యూస్ : టపాకాయల మోత... రంగు రంగుల వెలుగుతో మిరుమిట్లు గొలిపేలా కాంతులు... వేలాది మంది చూస్తుండగా అతి పెద్ద నరకాసురుని ప్రతిమను దగ్ధం చేయడంతో తుమ్మలగుంట లోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నరక చతుర్ధశి వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. శ్రీ కల్యాణ వెంకన్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో 52 రకాలతో కూడిన లక్ష 72 వేల టపాసులతో తయారు చేసిన నరకారుసుర ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 15 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో తమిళ నాడు రాష్ట్రం శివకాశి నుంచి ప్రత్యేకంగా తయారు చేసిన టపాకాయలతో రూపు దిద్దుకున్న నరకాసురుని ప్రతిమను నిపుణులైన 7 మంది కార్మికులు, 7 రోజుల పాటు శ్రమించి తయారు చేశారు. ముందుగా పూజలు నిర్వహించిన తర్వాత నరకాసుర ప్రతిమ దహన కార్యక్రమాన్ని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దీపం ముట్టించి ప్రారంభించారు. దాదాపు అర్ధ గంటకు పైగా ప్రతిమలోని లక్షలాది టపాసులు వివిధ రకాలైన శబ్ధాలు, వింత గొలిపే కాంతులతో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది జనం తరలివచ్చారు.చెడుపై మంచి విజయానికి ప్రతీక...చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ప్రపంచవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆలయం నిర్మించిన నాటి నుంచి ఏటా దీపావళి వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ప్రత్యేకంగా 15 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో భారీ నరకాసుర ప్రతిమను తయారు చేశామని, అందులో 1.72 లక్షల టపాసులను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

### నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు

# శ్రీకపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ హోమ మహోత్సవాలు

తిరుపతి(టీటీడి), 1నవంబర్,మనం ప్రతినిధి: పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోకకల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హోమ మహోత్సవాలు జరుగనున్నాయి. నవంబరు 2వ తేదీన హోమ మహోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. నవంబరు 2 నుంచి 4వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హోమం, నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్యస్వామివారి హోమం, నవంబరు 8న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హోమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి.అదేవిధంగా నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కాఆమ్మవారిహోమం(చండీహోమం), నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం), నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, డిసెంబరు 1న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు.గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హోమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది. ఈ హోమాల్లో భాగంగా నవంబరు 7న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 29న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి. హోమ మహోత్సవాలకు విశేష ఆదరణ :శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హోమ మహోత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హోమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హోమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హోమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సామూహికంగా ఈ హోమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

# నవంబరు 13న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి ఆస్థానం



తిరుమల,1నవంబర్,మనం ప్రతినిధి: నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు.

చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది.

### ప్రాశస్త్యం..

పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.

### నంబదువాన్ కథ

కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది.

### సూర్యదయానికి ముందే ఎందుకు?

14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు.

### ఆస్థానం

ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి

## దీపావళి కానుకగా పండుగ వాతావరణంలో

# దీపం-2 కార్యక్రమం



(మొదటి పేజీ తరువాయి)

నడిచి జిల్లా, రాష్ట్ర అభివృద్ధికితోడ్పడతామన్నారు.జిల్లా లో మెగా ఇండస్ట్రియల్ పార్క్,లాజిస్టిక్ పార్క్, ఐ టీ ఇండస్ట్రీలను, ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ లను, ఎలెక్ట్రానిక్ ఇండస్ట్రీలు, ఆటో మొబైల్ ఇండస్ట్రీలు పెట్టి జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా గౌ. రాష్ట్ర ముఖ్య మంత్రి గారు ఇచ్చిన మాట ప్రకారం తాము ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల పెన్షన్ రూ.1000 పెంచుతామని, అరియర్ అయిన 3 నెలల బకాయిలు కూడా ఇవ్వడం జరిగిందని, మెగా డి ఎస్ సి నిర్వహించడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, ఇది మంచి ప్రభుత్వం అనేందుకు ఇవే రుజువులన్నారు.ముఖ్యమంత్రి గారు ఎలాగైతే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారో చిత్తూరు జిల్లాని ఆదేవిధంగా అభివృద్ధి చేస్తామని, చిత్తూరు జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహణ, జిల్లా నందు విశ్వవిద్యాలయం నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా దీపం-2 పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ,ఎం ఎల్ ఏలు, మేయర్, దొరబాబు,ఎ.ఎస్.మనోహర్,గాంధీ,కఠారి హేమలత,అధికారులు జడ్పీ సి ఈ ఓ రవి కుమార్ నాయుడు,చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు,డి ఎస్ ఓ శంకరన్,గుడిపాల తహసీల్దార్,ఎం పి డి ఓ చంద్ర శేఖర్ రెడ్డి,శివరాజ్, నాయకులు సి.ఆర్.రాజన్, కోదండయ్య,అట్లూరి శ్రీనివాసులు,హేమాద్రి నాయుడు,మోహన్ రాజ్, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# 400 ఏళ్ల నాటి శివాలయ శిథిలాలను కాపాడుకోవాలి!

**సానంబట్లలో విజయనగర కాలపు శిథిలాలను పదిలపరచాలి!**

**పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివనాగిరెడ్డి**



చంద్రగిరి, నవంబర్ 1 మనం న్యూస్ : చంద్రగిరి మండలం, సానంబట్ల గ్రామంలో స్వర్ణముఖీ నది ఒడ్డున 400 ఏళ్ల నాటి శిథిల శివాలయాన్ని కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సిఈఓ, డా. ఈమని శివనాగిరెడ్డి అన్నారు. ఎస్వి యూనివర్సిటీ విశ్రాంత తెలుగుశాఖాధిపతి, ప్రముఖ రచయిత, పేటశ్రీ ఇచ్చిన సమాచారం మేరకు ఆయన శుక్రవారం నాడు సానంబట్ల శివారులోని సువర్ణముఖీ నది పరిసరాలను గాలించి, క్రీ.శ. 16-17 శతాబ్దాల నాటి ఒక ఫర్లాంగు పొడవు, అడుగున్నర వెడల్పు గల రాతికోట గోడ ఆనవాళ్లు, వరదలకు నేలమట్టమైన శివాలయ శిథిలాలను పేటశ్రీతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.

చంద్రగిరి నుంచి వెంకటపతి రాయలు పాలిస్తున్నప్పుడు, ఈ ప్రాంతం మట్ల అనంతరాజు ఆధీనంలో ఉండేదని, విజయనగర సైన్యం భటుల శిబిరం ఇక్కడ ఉండేదని, రాను రాను, సైన్యం భట్టుల గ్రామం సానంభట్ల అయిందని పేటశ్రీ చెప్పారు.

ఇక్కడ సైనిక శిబిరముందనటానికి, నదికి ఎడమ గట్టునున్న కోట గోడ శిధిలాలే ఆధారమని, శివాలయముందనటానికి, ఆలయ పునాదులు, పడిపోయిన గోడలు, స్తంభాలు, కప్పురాళ్లు, ఇటుక, సున్నంతో కట్టిన శిఖరం ఆనవాళ్లు తెలియజేస్తున్నాయనీ, ఆలయ విడి భాగాలపై విజయనగర కాలపు శిల్పాలు, చక్కటి నైపుణ్యానికి అద్దం పడుతున్నాయని శివనాగిరెడ్డి చెప్పారు. చారిత్రక ప్రాధాన్యత గల విజయనగరం కాలానికి చెందిన పడిపోయిన కోటగోడలు, ఆలయ శిథిలాలను పునరుద్ధరించి, భావితరాలకు అందించాలని గ్రామ సర్పంచ్ ముడిపల్లి సురేష్ రెడ్డికి సానంబట్ల గ్రామస్తులకు శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చరిత్ర పరిశోధకులు పాములపాటి శ్రీనాథ్ రెడ్డి, ప్రకాష్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

---

## అంబురు పంచాయతీ ప్రజలు శరణు శరణు మహా ప్రభో

# మా ఊరు మేత బీడు భూములు ఆక్రమణ రక్షించండి

**భక్షకులను శిక్షించండి అంటున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు**




వరదయ్యపాలెం, నవంబర్ 01, మనం న్యూస్: పంచాయతీలోని మేత వీడు ఆక్రమణ గురి అయిన భూములను గుర్తించి పంచాయతీకి అప్ప జెప్పలని స్థానిక సర్పంచ్,పంచాయతి ప్రజలు గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీ మేరకు అర్జీ నంబర్ (%ూ20241004395) వరదయ్య పాలెం మండలం తహశీల్దార్ అర్జీని స్వీకరించి మండల సర్వేయర్కు అప్పజెప్పి మేతబీడు భూములను గుర్తించి వాటికి హద్దులు ఏర్పరిచిభూ సర్వే రాళ్లు హద్దులలో ఉంచాలని చెప్పడంతో సర్వే చేసిన సర్వేయర్

274/4 లో 21.50ఎకరాలు

275-2లో 2.11 ఎకరాలు ఉన్నట్లు గుర్తించి వాటి హద్దుల్లో రాళ్లను అమర్చి వెళ్ళారు. మరుసటి రోజు ఆక్రమణదారులు భూ సర్వే రాళ్లను తీసేసి యదేచ్చగా దున్నడం ప్రారంభించారు. ఎవరైనా అడుగుతే మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అని చెప్తూ రెవెన్యూ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి మా పని మేము చేసుకుంటున్నాము అంటూ యదేచ్చగా నాటు నాటడానికి సిద్ధం చేసినట్టు ప్రజలు వాపోతున్నారు .శరణు శరణు మహాప్రభు అంటూ ఎన్నిసార్లు వేడుకున్నా మండల తహశీల్దార్ గారికి చలనం లేనట్లు వ్యవహరిస్తున్న తీరును చూస్తే ఆయనకు లంచం ఇస్తే ఏ పనైనా చేయొచ్చు అన్న తీరున వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు లబో దిబోమంటున్నారు.

అంతేగాక శ్మశానం

272సర్వే నెంబర్లో 1-54ఎకరాలు ఆక్రమణకు గురి అయినట్లు గుర్తించారు. వాటిలో కూడా కాసుల కక్కుతి పడుతున్న రెవెన్యూ అధికారులు. మరీ ముఖ్యంగా మండలాన్ని మెజిస్ట్రేట్గా రక్షించాల్సిన తహశీల్దార్ గారు మండలంలో ప్రజలకు వ్యక్తులకు గొడవలు సృష్టించడం,స్మశనాలకు దారుల వ్యవహారంలో గొడవలు సృష్టించడం, పట్టా భూములు ఉన్నా దారుల వ్యవహారంలో ఎటూ తేల్చకుండా వారిని కార్యలయం చుట్టూ తిప్పి చివరికి నాకేంటి అనే ధోరణితో వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు విస్మయం కలిగించే విదంగా ఉండడమే కాక ప్రజల కనీస ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో ఆలస్యం అయ్యేలా ప్రజలను ఇబ్బందులకు గురి చేయుచున్నారు అలాగే ఎప్పుడు ఫోన్ చేసిన ఫోన్ తీయకుండా ప్రజల సమస్యలను పెడ చెవిన పెట్టి ఎక్కడ డబ్బు వస్తే అక్కడ వాలిపోవడం. వైఎస్ఆర్సీపీ నాయకులకు సాయంకాలం 7గంటలకు కూడా రెవెన్యూ లో పనులు చెపించడానికి ఉన్న సమయం మండలంలోని ప్రజల మీద దృష్టి పెట్టకుండా ఎప్పుడూ హై కోర్టు, కలక్టరేట్ అని చెప్తూ తప్పించుకొని తిరగడం తప్ప ప్రజల సమస్యను ఆలకించి పరిష్కారం చేసే అధికారులు కరువయ్యారని వాపోతున్నారు..

ఈ విధంగా వ్యవహరిస్తున్న తీరును బట్టి ఆలోచిస్తే ఆయన అక్రమార్జనే తన ద్యేయంగా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఆయనను భూ సర్వే అధికారిగా నియమించిన సమయంలో ఆయనను వరదయ్య పాలెం మండలం పని చేస్తూ అప్పటి ప్రభుత్వా పార్టీ నాయకులతో ఉన్న సన్నిహిత్యంతోనే ఆయనను ప్రమోషన్ మీద అనంతపురం వెళ్ళి ఒక వైఎస్ఆర్సీపీ మండల ముఖ్య నాయకుడు తన22 %ూ%,డీ కేటీ భూములు రిజిస్ట్రేషన్ కోసం లాబింగ్ చేసి ఆయనను మండలానికి రప్పించుకొని తన పనులు చక్కబెట్టుకున్నట్లు వినికిడి అంతేకాకుండా అంబూరు పంచాయతీ ఇంచార్జి రెవెన్యూ అధికారి తను పంచాయతీ దగ్గరలో నీ గ్రామానికి చెందిన వాడు కనుక ఈ విధమైన ఆక్రమణదారులను కాపాడుటకు తన శాయశక్తుల ప్రయత్నిస్తూ ప్రజలను మభ్యపెట్టే విధంగా తన సంపాదన అక్రమార్జనను ఉన్నతాధికారులతో కలిసి నీకు, నీకు, నాకు అంటూ ఈ విధమైన తప్పిదాలకు పాల్పడుతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు ... అంతేకాకుండా అంబూరు పంచాయతీలో రెవెన్యూ అధికారులే భూములు కొనుగోలు, అమ్మకము చేసుకుంటూ డీ కేటి , చెరువులను ఆక్రమించేస్తున్న పట్టించుకోలేని సందర్భాలు ఉన్నాయి .ఇకనైనా వీటన్నిటిపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని అంబూరు గ్రామస్తులు వేడుకోలు కాపాడండి రక్షించండి అయ్యా అంటున్నారు.

---

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... ప్రజలకు శాపం..

**కరెంట్ మురుగునీటి సమస్యలపై రోడ్డెక్కిన KPV పురం (రాచకండ్రిగ ) గ్రామస్తులు**

**శ్రీకాళహస్తి బితడ రోడ్డుపై బైఠాయించి నిరసన**




వరదయ్యపాలెం, నవంబర్ 01, మనం న్యూస్: వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం పంచాయతీ రాచకండ్రిగ (కేపీవీ పురం) లో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. శ్రీకాళహస్తి బితడ రహదారిపై బైఠాయించి కరెంట్ సమస్య డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని నినాదాలు చేశారు. గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ నుంచి లో ఓల్టేజ్ కారణంగా కరెంట్ సక్రమంగా పంపిణీ కావడం లేదని ఆవేదన చెందారు. లో ఓల్టేజ్ వల్ల ఫ్యాన్లు ఫ్రిజ్ లు కాలిపోతున్నయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా రాంచకండి గ్రామంలో గత కొన్ని సంవత్సరముల డ్రైనేజీ కాలువల సమస్య ఉందని మీడియా కు గ్రామస్తులు విన్నవించుకున్నారు.అంతేకాక అపార్ట్ మెంట్ల నుంచి మురుగునీరు రాత్రివేళల్లో రహదారులు వీధుల్లో వదిలేస్తుండటంతో దుర్వాసన భరించ లేకపోతున్నమని, దీనివల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలు విషజ్వరాలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కరించేవరకు ఆందోళన విరమించబోమని అన్నారు . విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నో రోజులుగా మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు

అనంతరం శ్రీసిటీ ఎస్సై హరి ప్రసాద్ అక్కడకు చేరుకుని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తడ చెల్లయ్య, కొమ్మల వేణు, %ణ% షణ్ముగం, %=% సుధాకర్ %దీ% రమణయ్య ,వెంకటరమణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

---



## జిల్లాలో పండుగ వాతావరణంలో జరిగిన నవంబర్ నెలకు సంబంధించిన

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ

**జిల్లాలో 2,65,488 మంది లబ్దిదారులకు సుమారు రూ.112.37 కోట్లు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేపట్టాం: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతిటౌన్, నవంబర్ 01,మనం ప్రతినిధి : జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నేడు శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగిందని ఉదయం 6గం.ల నుండి పెన్షన్ల పంపిణీ ప్రారంభించి జిల్లాలో 2,65,488 మందికి 5295 మంది సచివాలయ సిబ్బంది ద్వారా రూ.112.37 కోట్ల పంపిణీకి చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్యం, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, %ఎ×ఎ% వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు మరియు డప్పు కళాకారులకు రూ.3,000/- ల నుండి రూ.4,000/- వరకు పెంచడమైనది. అలాగే వికలాంగుల పెన్షన్ లు రూ.3,000/- ల నుండి రూ.6,000/- వరకు పెంచడమైనది. %ణవీూ% పెన్షన్ లు రూ.5,000/- ల నుండి రూ.10,000/- వరకు పెంచడమైనది. ఇందులో శాశ్వత వికలాంగులకు రూ.5,000/- ల నుండి రూ.15,000/- వరకు పెంచడం జరిగిందని అందులో భాగంగా ప్రతి నెలా 1 వ తేదీన సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేయడం జరుగుతోందని అధికారులు బాగా పనిచేశారని తెలిపారు. ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి తమ పరిధిలోని లబ్దిదారులకు నేడు వంద శాతం పింఛన్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా పింఛన్ అందుకున్న లబ్ధిదారులు 1 వ తేదీన క్రమం తప్పకుండా పింఛన్ అందుతోందని ఆలస్యం లేకుండా పెన్షన్ పంపిణీ చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

నేడు పలు నియోజకవర్గాలలో ఎమ్మెల్యే లు, ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బందితో కలిసి ఉదయం నుండి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2,65,488 మంది లబ్దిదారులకు సుమారు రూ.112.37 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టామని అన్నారు. ఏదేని కారణం చేత పెన్షన్ల నేడు తీసుకోలేని వారికి నవంబర్ 2 వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని, తప్పకుండా వారు వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.

---

# మహిళాపక్షపాతి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి: దీపం 2.0 పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. దీపం పథకం 2.0ను బైరాగిపట్టెడలోని మహాత్మాగాంధీ హైస్కూల్ లో లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అందించారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీపం 2.0 పథకాన్ని దీపావళి కానుకగా మహిళలకు అందించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నెరవేరుస్తున్నారని ఆయన తెలిపారు. గతంలోనే చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు మహిళల సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందని ఆయన అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల కూడా త్వరలోనే నెరవేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తిరుపతి నియోజకవర్గంలో 1, 14,900 ఎల్ పీజి కనెక్షన్స్ ఉంటే అందులో 49 వేల మందికి దీపం 2.0 వర్తిస్తుందని ఆయన చెప్పారు. దీని కోసం సంవత్సరానికి 17 కోట్ల చొప్పున ఐదేళ్లలో 86కోట్లు ప్రభుత్వం వ్యయం చేస్తోందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం 11లక్షల కోట్లు అప్పు చేసి దోచుకుందని ఆయన విమర్శించారు. మున్సిపల్ కార్పోరేషన్ నగర కమిషనర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ దీపం 2.0 పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడే మంచి పథకమన్నారు. తనకు ఊహ తెలిసన రోజుల్లో గ్యాస్ సిలిండర్ వ్యయంతో కూడినది కావడంతో కట్టెల పొయ్యలే ఎక్కువ మంది వాడేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. కట్టెల పొయ్య కారణంగా మహిళలు ఎక్కువ మంది ఊపితిత్తుల వ్యాధితో బాధపడే వారిని ఆమె చెప్పారు. దీపం 2.0 కింద ఏడాదికి మూడు సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వం అందించనుందని ఆమె తెలిపారు. ఉచితంగా ఇస్తున్న గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీలు, మహిళలు దుర్వినియోగం చేయకుండా చూడాలని ఆమె కోరారు. గ్యాస్ సిలిండర్ మొత్తాన్ని నేరుగా లబ్దిదారుల ఖాతాలకే ప్రభుత్వం చెల్లిస్తుందని ఆమె చెప్పారు. దీపం 2.0 పథకం బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఉంటే ప్రతి సోమవారం జరిగే ప్రజాఫిర్యాదుదారుల వేదిక ద్వారా పరిష్కరించుకోవాలని లబ్దిదారులకు ఆమె విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, ఏపి అర్బన్ డెవలప్మెంట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ డైరక్టర్ వూకా విజయ్ కుమార్, టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీధర్ వర్మ, పులిగోరు మురళీ, మహేష్ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, బీజి కృష్ణ యాదవ్, పాటకం వెంకటేష్, ఆనందబాబు యాదవ్, మన్యం శ్రీనివాస్ జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, రమేష్, బలరామ్, వెంకటేష్, శ్రావణ్, పవన్, నైనార్ శ్రీనివాస్, ఆనంద్, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి వరప్రసాద్, చంద్రశేఖర్, తేజ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఆధారాలతో బాధితులను పంపండి

**మధ్యవర్తులకు హితవు పలికిన మీడియా మిత్రులు**

**పదేపదే ప్రెస్ క్లబ్ కు వస్తున్న వారికి పాత్రికేయుల విజ్ఞప్తి**




శ్రీకాళహస్తి , ఏర్పేడు మండలం , వికృతి మాల ప్రాంతంలో పానకం సుధాకర్ రెడ్డి భూమిక్రయ విక్రయాల విషయంలో ... పదేపదే తిరుపతి ప్రెస్క్లబ్లో ప్రెస్ మీట్ లు పెడుతున్న విధానాన్ని ఖండిస్తూ... అసలైన బాధితులు ప్రెస్ క్లబ్ లో వారి సమస్య లను ఒరిజినల్ రిజిస్టర్ పత్రాలతో హాజరై వివరించాలే గాని .. మధ్య వర్తుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలను కోవడం అవివేకమని... ఇరువర్గాలు పానకం సుధాకర్ రెడ్డి , అంబేద్కర్ స్టార్ కృష్ణ ల సతీమణులు వచ్చి వారి గోడును తెలుపుకోవాలని హాజరైన మధ్యవర్తులకు పాత్రికేయులు సూచనలి చ్చారు. ఈ విలేకరుల సమావేశంలో స్టార్ కృష్ణ మిత్రులు టీటీడీ ఎస్సీ సెల్ రేణిగుంట మండలం అధ్యక్షులు శేషాద్రి , చలపతి , నాని , రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## కామసాని దొరస్వామి రెడ్డి పార్ధవ దేహానికి నివాళులర్పించిన

**మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి**



(మనం న్యూస్ నవంబర్ 1): వెదురుకుప్పం మండలం కొండ కింద పల్లి గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన కామసాని దొరస్వామి రెడ్డి, మృతదేహానికి పూలమాలవేసి గణ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదారుస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి, అదేవిధంగా ఆక్టోబర్ టెన్ విధాలుగా తోడుంటానని హామీ ఇవ్వడం జరిగింది. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరకాల కుప్పం రామయ్య, వైసిపి నాయకులు బొమ్మసముద్రం శివాజీ, నరసింహారెడ్డి, తిరుమలయ్య పల్లి పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి పింఛను అందజేత



చౌడేపల్లి నవంబర్ 1 మనం.. న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి 100 కిలోమీటర్లు వెళ్లి పింఛను అందించిన సంఘటన చౌడేపల్లిలో చోటుచేసుకుంది మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు ఆమిని గుంట పంచాయతీ నూనెముద్దనపల్లి కి చెందిన నరసింహులు అనారోగ్యంతో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు దీంతో ఆమినిగుంట సచివాలయ అధికారులు గోవర్ధన్ గణేష్ లు 100 కిలోమీటర్లు దూరం వెళ్లి సిమ్స్ లో చికిత్స పొందుతున్న నరసింహులుకు ఎన్టీఆర్ భరోసా పింఛను మొత్తాన్ని అందించారు కష్ట కాలంలో పింఛనును తన వద్దకు తీసుకువచ్చి ఇచ్చిన వారిద్దరినీ పలువురు పలువురు అభినందించారు

## కొంతకాలంగా అనారోగ్యంతో గీతాంజలి అనే మహిళకు తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ పింఛను అందజేత



తిరుపతి జిల్లా బుచ్చినాయుండుకండ్రిగ మండలంలోని నెలవాయి గ్రామం నందు నివసిస్తున్న సుందరయ్య సతీమణి అయినటువంటి గీతాంజలి అనే మహిళ కొంతకాలంగా అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆమెకు 1-11-2024. తేదీన చందవలసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్4000 రూపాయలను వెస్ట్ వర్తుర్ సచివాలయ సిబ్బంది అయిన డిజిటల్ అసిస్టెంట్ సురేష్ గారు అలాగే నెలవాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయిన దేవేంద్రబాబు వీరిద్దరూ వారి సొంత ఖర్చులతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ కి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి వారికి పింఛన్ అందు చేయడం జరిగినది

## వి కోట పట్టణంలో గుర్తు తెలియని శవం లభ్యం,



వి కోట నవంబర్ 1 మనం న్యూస్: వి కోట - పలమనేరు జాతీయ రహదారి రోడ్డు పక్కలో ఉన్న ఆగా కళ్యాణమండపం,, సమీపంలో ఉన్న కాలువలో,, మృతదేహం ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించిన అనంతరం పంచనామ నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,,

## టీడీపీ నేతకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి రూరల్, నవంబర్ 01,మనం న్యూస్.మండలంలోని అరవకొత్తూరు గ్రామంలోని నాగంపల్లి ముత్తు రెడ్డి శుక్రవారం మృతి చెందారు.వారి భౌతికాయానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు.

# జిల్లా అధ్యక్ష ప్రమాణ స్వీకారానికి తరలిరండి: తిరుపతి ఎంపీ గురుమూర్తి

మన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌ" శ్రీ వై. యస్ జగన్మోహన్ రెడ్డి గారు, ఉమ్మడి చిత్తూరు అధ్యక్షులుగా శ్రీ భూమన కరుణాకర రెడ్డి గారిని నియమించడం జరిగింది. ఈ నెల 3వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షునిగా మనందరి ప్రియతమ నాయకుడు శ్రీ భూమన కరుణాకరరెడ్డి గారు బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికివై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ గౌ శ్రీ వై వి సుబ్బారెడ్డి గారు,వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, గౌ శ్రీ కె. విజయసాయి రెడ్డి గారు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు, గౌ శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సలహాదారులు, గౌ" శ్రీ సజ్జల రామకృష్ణ రెడ్డి గారు,వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు, గౌ" శ్రీ బొత్సా సత్యనారాయణ గారు,మాజీ మంత్రివర్యులు గౌ" శ్రీ అంబటి రాంబాబు గారు,వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గౌ" శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు హాజరు కానున్నారు.ఈ కార్యక్రమం వైఎస్సార్‌సీపీకి అత్యంత ముఖ్యమైంది. జమిలి ఎన్నికల నేపథ్యంలో మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సైన్యాన్ని సమాయత్తం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ ప్రముఖులు విచ్చేయుచున్నారు. కావున కరుణాకరరెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరై మన సత్తా ఏంటో చాటి, ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసుకోవడం ద్వారా, భవిష్యత్ వైఎస్సార్‌సీపీదే అని చాటి చెప్పాలని కోరుతున్నాను.తిరుపతి–చిత్తూరు హైవే రహదారిపై (150 అడుగుల బైపాస్ రోడ్) నయారా పెట్రోల్ బంకు పక్కన హొటల్ సదరన్ స్పైస్ సమీపంలో నిర్వహించనున్న కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ సైనికులంతా తరలి రావాలని పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నాను.

కావున పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, %వీుజ% లు, %గ్రాజ% లు, మండల అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు, యువత మరియు మహిళా విభాగం నాయకులు తప్పక కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరుతున్నాము.

కార్యక్రమం అనంతరం భోజన ఏర్పాట్లు చేయబడ్డాయి.

# భక్తి శ్రద్ధలతో దీపావళి అమావాస్య నోములు

రామసముద్రం, నవంబర్ 1 మనం న్యూస్ : భక్తి శ్రద్ధలతో దీపావళి అమావాస్య నోములు. మండలంలో దీపావళి నోములు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగంగా రామసముద్రం, చెంబకూరు శివాలయాల్లో అమావాస్య నోములో నోచుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చెంబకూరు కాశీ ఈశ్వరా ఆలయంలో శంకరశాస్త్రి అభిషేకలు నిర్వహించి కేదారేశ్వరా కథ భక్తధులకు చదివి వినిపించి తీర్థ ప్రసాదలు అందించారు. ఈ కార్యక్రమం లో ఆలయ సహాయ అర్చకులు సురేష్ స్వామి,ఆలయ





# టి టి డి పాలక మండలి సభ్యుడు గా శాంతారాం ను నియమించినందుకు సంతోషకరం

**రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి ఎస్ ముని రత్నం**





కుప్పం నవంబరు 1 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్టీసి వైస్ ఛైర్మన్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు, డాక్టర్ సురేష్ బాబు, టీటీడీ పాలక మండలి సభ్యుడు శాంతారాం మాట్లాడుతూకుప్పం నియోజకవర్గానికి చెందిన వైద్యం శాంతారాంను టీటీడీ పాలకమండలి సభ్యుడిగా నియమించడం సంతోషకరంసీఎం చంద్రబాబుకు ధన్యవాదాలుతెలిపారుగత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారు ప్రతిష్టాత్మకమైన పదవిని శాంతారాం కు ఇవ్వడం శుభపరిణామం..కుప్పం నియోజకవర్గాన్ని సీఎం చంద్రబాబు ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తారమనిధార్మిక సంస్థ అయిన టీటీడీలో శాంతారాంకు సభ్యత్వం రావడం పూర్వజన్మ సుకృతం..శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పురాతన ఆలయాలను అభివృద్ధి చేయాలని. కుప్పం నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని

గత వైసిపి ప్రభుత్వం నాయిబ్రాహ్మణులను నమ్మించి మోసం చేశారనిరాష్ట్రంలోని 1200 ఆలయాల్లో నాయిబ్రాహ్మణులకు స్థానం కల్పించాలని

సీఎం చంద్రబాబు జీఓ తీసుకువచ్చారు తెలిపారు

# మహిళాపక్షపాతి ప్రభుత్వం మాది: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**మహిళా సాధికారిత మా లక్ష్యం: కమిషనర్ ఎన్.మౌర్య**





మనది మహిళా పక్షపాతి ప్రభుత్వం అని, దీపం 2.0 పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. దీపం పథకం 2.0ను బైరాగిపట్టెడలోని మహాత్మాగాంధీ హైస్కూల్ లో లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అందించారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీపం 2.0 పథకాన్ని దీపావళి కానుకగా మహిళలకు అందించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నెరవేరుస్తున్నారని ఆయన తెలిపారు. గతంలోనే చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు మహిళల సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందని ఆయన అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల కూడా త్వరలోనే నెరవేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తిరుపతి నియోజకవర్గంలో 1, 14,900 ఎల్ పీజి కనెక్షన్స్ ఉంటే అందులో 49 వేల మందికి దీపం 2.0 వర్తిస్తుందని ఆయన చెప్పారు. దీని కోసం సంవత్సరానికి 17 కోట్ల చొప్పున ఐదేళ్ళలో 86కోట్లు ప్రభుత్వం వ్యయం చేస్తోందని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ దీపం 2.0 పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడే మంచి పథకమన్నారు. తనకు ఊహ తెలిసిన రోజుల్లో గ్యాస్ సిలిండర్ వ్యయంతో కూడినది కావడంతో.. కట్టెల పొయ్యిలే ఎక్కువ మంది వాడేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. కట్టెల పొయ్య కారణంగా మహిళలు ఎక్కువ మంది ఊపితిత్తుల వ్యాధితో బాధపడే వారిని ఆమె చెప్పారు. దీపం 2.0 కింద ఏడాదికి మూడు సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వం అందించనుందని ఆమె తెలిపారు. ఉచితంగా ఇస్తున్న గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీలు, మహిళలు దుర్వినియోగం చేయకుండా చూడాలని ఆమె కోరారు. గ్యాస్ సిలిండర్ మొత్తాన్ని నేరుగా లబ్దిదారుల ఖాతాలకే ప్రభుత్వం చెల్లిస్తుందని ఆమె చెప్పారు. దీపం 2.0 పథకం బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఉంటే ప్రతి సోమవారం జరిగే ప్రజాఫిర్యాదుదారుల వేదిక ద్వారా పరిష్కరించుకోవాలని లబ్దిదారులకు ఆమె విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టండి.

**కమిషనర్ ఎన్.మౌర్య.**




తిరుపతి నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని సీకాం కాలేజ్ సమీపం, లీలామహల్ జంక్షన్ లోని మస్టర్ గదుల వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదును శుక్రవారం తెల్లవారుజాము పరిశీలించారు. అనంతరం జీవకోన, సత్యనారాయణపురం కూడలి, అమెరికన్ బార్, చేపల మార్కెట్, పండ్ల వీధి, గాంధీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ (జి.వి.పి.)ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యేలా చూడాలని, అలా రాని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలోని ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. అలాగే గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ (జి.వి.పి.) వద్ద చెత్త ను వాహనాలతో తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి వద్ద చెత్త సేకరణ ఒక క్రమ పద్ధతి నిర్దిష్ట సమయంలో జరిగేలా చూడాలని అన్నారు. నైట్ స్విపింగ్ కూడా రెగ్యులర్ గా చేయాలని, నగరంలో ఎక్కడా చెత్త కనపడకుండా సిబ్బంది పనిచేయాలని అన్నారు. అలాగే రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మధుకుమార్, శానిటరీ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు..




## ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, నవంబర్ 01,మనం న్యూస్. శ్రీ కాళహస్తిలో పట్టణంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ పథకాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తన తండ్రి గారైన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా శ్రీకాళహస్తి లో ప్రారంభించిన దీపం పథకం 1, మరలా తాను దీపం 2 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ పథకం పేద ప్రజలకు ఒక వరమని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## నేటి నుంచి కార్తీక మాసం ప్రారంభం





సోమల నవంబర్01 మనం న్యూస్: శివుని భక్తులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం నేటి నుంచి ప్రారంభమవుతున్నట్లు దుర్గం కొండలో వెలసిన గార్గేయ మునీశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు త్రివిక్రమ్ స్వామి శుక్రవారం తెలిపారు. ఆయన వివరాల మేరకు రెండవ తేది శనివారం నుంచి డిసెంబర్ నెల ఒకటవ తేదీ వరకు కార్తీకమాసం ఉంటుందని పేర్కొన్నారు. ఆలయంలో రోజు పూజలు జరుగుతాయన్నారు. ప్రతి సోమవారం స్వామికి పంచామృతాభిషేకాలతో పాటు ప్రత్యేక అలంకరణలు చేసి మంగళహారతులు నిర్వహిస్తామన్నారు. భక్తులు సకాలంలో ఆలయానికి చేరుకుని స్వామివారి పూజలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ప్రతి ఇంటా దీపకాంతులు ప్రజ్వలిల్లాలి

**తాహాశీల్దార్ జనార్ధన్ రాజు**

**దీపం పథకంతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం**




చిన్నగొట్టిగల్లు నవంబరు 1మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లతో ప్రతి ఇంటా దీప కాంతులు ప్రజ్వలిల్లాలని తహసిల్దార్ జనార్దన్ రాజు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ జనార్దన్ రాజు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ జనార్ధన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను నెరవేర్చులా మహిళల సంక్షేమం కోసం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయడం హర్షినీయమన్నారు. ప్రతి కుటుంబానికి నిత్యవసరంగా మారిన వంట గ్యాస్, పెరిగిన ధరల కారణంగా పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడేదని అన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళా కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు చేయూతను అందించినట్లవుతుందన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రభుత్వం అందించే గ్యాస్ సబ్సిడీ లను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గ్యాస్ ఏజెన్సీ డీలర్ రమేష్,మోహన్ రెడ్డి ఈవోపిఆర్ డి సోమశేఖర్ రెడ్డి, సెక్రటరీ మదన్ మోహన్ రాజు, వి ఆర్ వో మస్తాన్,స్వచ్ భారత్ కో ఆడినేటర్ గిరి, ఎంపీటీసీ విజయశేఖర్ గౌడ్ , చోటా మస్తాన్, రాజగోపాల్ నాయుడు, రెడ్డప్ప నాయుడు, సురేంద్ర, చిట్టి చెంగయ్య హరినాధ్ రెడ్డి, మల్లీశ్వర్ ఎర్రయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి

**వైద్యాధికారి డాక్టర్ ఆర్.జయశ్రీదేవి**

**స్విమ్స్ ఆధ్వర్యంలో బివి పాళెంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్**

ప్రాథమిక దశలో రొమ్ము క్యాన్సర్ ను గుర్తించేందుకు 35 ఏళ్లు దాటిన మహిళలందరూ మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలని రామాపురం వైద్యాధికారి డాక్టర్ ఆర్.జయశ్రీదేవి తెలిపారు. స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో శుక్రవారం రామాపురం పిహెచ్ సి పరిధిలోని బివి పాళెం సచివాలయంలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.కాగా, నవంబరు 4న రామాపురం పిహెచ్ సి పరిధిలోని కారూరు, పూడి, నవంబరు 5న పేర్నాడు పిహెచ్ సి పరిధిలోని దామానెల్లూరు, కెసిఎన్ గుంటలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు జరుగనున్నాయి.ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎవి.చైతన్యభాను, ఎంపిటిసి సి.రమేష్, సర్పంచ్ కె.గీతాప్రకాష్, సచివాలయ కార్యదర్శి జాషువా, స్థానిక నాయకులు సెల్వి సుధాకర్, సూపర్వైజర్ ఎం.రాజకుమారి, ఎంల్ హెచ్ పి జి.శ్రీదేవి, ఏఎన్ఎం సంపతి, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# త్వరలో రూ. వెయ్యికే ఇసుక: మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారన్నారు. మా మీద కోపంతో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఫించన్లు సక్రమంగా ఇవ్వకుండా సచివాలయాలకు పిలిపించి అవ్వాతాతల్ని నానా ఇబ్బందులకి గురి చేశాడన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రతీ నెలా 1వతేదే ఉదయం 6 గంటలకే పంపిణీ మొదలు పెట్టి...అధికారులు, ప్రజా ప్రతినిధులందరూ కలిసి ఇంటింటికెళ్లి లబ్ధిదారులకి ఫించన్లు అందచేసి 98 శాతం పూర్తి చేస్తున్నామని చెప్పారు. పెన్షన్లు పెంచుతున్నట్లు ఇచ్చిన మాట తప్పకూడదని సీఎం చంద్రబాబు ఖజానా ఖాళీ అయినా...లబ్ధిదారులకి ఫించన్లు అందచేస్తున్నారన్నారు. సంవత్సరం మహిళలకి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేస్తామని చెప్పారని...ఆ కార్యక్రమాన్ని శ్రీకాకుళం సీఎం చంద్రబాబు మధ్యహ్నం 2 గంటలకు ప్రారంభిస్తున్నారని...ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ప్రారంభిస్తారన్నారు. ఈ పథకం అంత త్వరగా అమలు చేయడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలందరూ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. ప్రతీ నెలా నేనే స్వయంగా వచ్చి ఫించన్లు ఇస్తుంటే...లబ్ధిదారుల ఆనందానికి హద్దులేవన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం లేదని వైసీపీపై తనదైన శైలిలో నారాయణ సెటైర్లు వేశారు. అయినా కూడా ఉచిత ఇసుక పాలసీపై వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. . గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 15వతేదీ వరకు రివర్‌లో సాండ్ తీసేందుకు వీలు లేదన్నారు. అక్టోబర్ 15 తరువాత ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చామన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సుమారు నాలుగు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల ట్రాక్టర్ ఇసుక రూ. 4వేల నుంచి 5వేలు ఉంటే...ఒక్క సారిగా రూ. 2వేల నుంచి 1500లోపే పడిపోయిందన్నారు. దగ్గరగా ఉంటే రూ. 1500లు, దూరంగా ఉంటే రూ. 2వేల లోపు ఖర్చవుతుందన్నారు. దీంతో ప్రజలు ఇసుకని ఎంతో ఫ్రీగా, స్వేచ్ఛగా తీసుకెళుతున్నారన్నారు. మొత్తం మీద ఇసుక రేటు రూ. 1200లకు రావాలన్న ఆలోచనతోనే ప్రజలకి దగ్గర ఏరియాలో రీచ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇవన్నీ ప్రజలకి తెలుసునని...వైసీపీ వాళ్లు చేస్తోన్న రాద్ధాంతాన్ని పట్టించుకునే పరిస్థితిలో ప్రజలు లేరని ఎద్దేవా చేశారు. ఏం చేయాలో...ఎలా చేయాలో...నాకు ఒకరు చెపాల్సిన అవసరం లేదని...నేను అధికారులతో, ప్రజాప్రతినిధులతో నిత్యం మాట్లాడుతూనే ఉంటానన్నారు. ప్రభుత్వం ఏదైతే డిసైడ్ చేస్తుంటే...దానిని అమలు చేయడమే మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత అని చెప్పారు. రాబోయే 10, 15 రోజుల్లో ఇసుక వెయ్యి రూపాయలకే వస్తుందని...ప్రజలకి ఆయన శుభవార్త చెప్పారు. మేము ధరలు తగ్గిస్తే...ఇప్పుడు వైసీపీ వాళ్లు ధర్నాలు చేయడం ఏంటోనని...అది విడ్డూరంగా ఉందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వాళ్లు ఎందుకు ధర్నా చేశారో అర్థం కాక...ప్రజలే నవ్వుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రెండు కళ్లు లాంటివన్నారు. రాష్ట్రాభివృద్ధి జరిగితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అలాంటి విజన్‌తోనే సీఎం చంద్రబాబు ముందుకెళుతున్నారన్నారు. రాష్ట్రానికి ఎంతో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కూడా విదేశాల్లో పర్యటిస్తూ...మన రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో నగరంలోని రోడ్లు, డ్రైన్లన్నీ పూర్తిగా కంప్లీట్ చేస్తామని చెప్పారు. 2019 నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రాజెక్టులు ఆగిపోయాయని గుర్తు చేశారు. అప్పుడు ఈ ప్రాజెక్టుల కోసం హడ్కో లోను రూ. 1100 కోట్లను మంజూరు చేయించానన్నారు. దాంట్లో హడ్కో లోను ఇచ్చిందని పనులు కూడా ప్రారంభించామన్నారు. హడ్కో నుంచి రూ. 165 కోట్లు రావాల్సి ఉంటే గత ప్రభుత్వం వదిలేసిందని ఆరోపించారు. మా మీద కోపం ఉండవచ్చుని...ప్రజలేం పాపం చేశారని...ఆ రూ. 165 కోట్లు ఎందుకు వదిలేశారని ఆయన గత ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటిగా కంప్లీట్ చేసి...నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా చేస్తానని నారాయణ హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్ రెడ్డి తో పాటు..మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి... నగర అధ్యక్షుడు మామిడాల మధు.. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, 3వ డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్) నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్, బట్వాడిపాలెం సెంటర్లో దీపం పథకాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆర్.డి.ఓ. నాగ సంతోష్ అనూష, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ పిండి శాంతిశ్రీ లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలవేళ చెప్పిన హామీలను ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మన రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని , రాజధాని అమరావతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాలవల్ల ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.పై కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిండి సురేష్, తాటి వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంఛార్జులు ఊరందూరు సురేంద్ర బాబు, మన్నెం పెంచల నాయుడు, టీడీపీ నాయకులు షేక్ అబ్దుల్ రసూల్, పూడి ఆనంద్, చెంగలపట్టు శేఖర్, శశిధర్, నగిరి శేఖర్, చల్లా భాస్కర్, మారుతి, మనోహర్, నీతిరాజ్, అమీన్, ముజమీర్, చంద్ర, శ్రోణిత్, సాజిత్, జిలాని, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపొట్టి శ్రీరాములు గొప్పతనం ఆదర్శనీయం

**కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**





కావలి, మనం న్యూస్: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగఫలం మరువలేనిదని ఆయన గొప్పతనం ఆదర్శనీయమని, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలి, తెలుగు వారంతా ఒక రాష్ట్రం కింద ఉండాలని తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఏర్పడిన నాటి ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా శుక్రవారం కావలి పట్టణంలోని ట్రంకు రోడ్డులో గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి పొట్టి శ్రీరాములని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని, తెలుగు వారంతా ఒకచోట ఉండాలని పొట్టి శ్రీరాములు కృషి చేశారని తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితంగా 1956 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, నాటి ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరపటం జరిగిందని తెలిపారు. జరిగిన పరిణామాల్లో తెలంగాణ, ఆంధ్ర విడిపోయిన తరువాత జూన్ 2న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం గా నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ చరిత్రలో భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం 56 రోజులపాటు ఆమరణ దీక్ష చేపట్టి అమరుడైన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన దహన సంస్కారాలకు సైతం ఎవరూ ముందుకు రాని సమయంలో సాధు సుబ్రహ్మణ్యం, ఘంటసాల వెంకటేశ్వర్లు పిలుపుతో లక్షలాదిమంది జనం మద్రాసు కు విచ్చేసి అంతిమ సంస్కారాల్లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను పుణికి పుచ్చుకొని తెలుగు వారు తలెత్తుకునే విధంగా తెలుగు భాషను రెండవ ప్రాధాన్యత భాషగా నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి విలువను ఎన్టీఆర్ పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్యవైశ్య అధ్యక్షులు తటవర్తి రమేష్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరివీధి ప్రసాద్, అర్షియా బేగం, కోట రమేష్, తటవర్తి వాసు, ఆర్యవైశ్య నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ ఆడపడుచులకు వరం

**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**



మనుబోలు, (నవంబర్ 1) మనం న్యూస్: చంద్రబాబు ప్రభుత్వం ఉచిత గ్యాస్ పంపిణీ ఆడపడుచులకు వరమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.మనుబోలు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ లు పంపిణీ చేశారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకాకుళంలో ఉచిత గ్యాస్ సిలిండర్లా పంపిణీ కార్యక్రమం ప్రారంభించారని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సంవత్సరానికి మూడు విడతలగ్యాస్ సిలిండర్ పంపిణీకి సుమారు 2700 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఆడపడుచులకు ఈ పథకంతెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు వరంగా వర్ణించారు. ఎన్నికల హామీలు సూపర్ సిక్స్ లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా ఆంధ్ర రాష్ట్రంలో 4000 పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోఅందరూ ముఖ్యమంత్రులు 1200 పింఛన్ పంపిణీ చేస్తే 2800 పింఛన్ పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. అనంతరం గత ఐదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న మనుబోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి త్వరలో నిధులు మంజూరు చేసి పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్యాస్ పంపిణీకు విచ్చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి కు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, వి. రామకృష్ణయ్య, బొమ్మి సురేంద్ర, మధు నాయుడు, కిష్టమనాయుడు, దొడ్డపునేని రాజా నాయుడు, రామానాయుడు, మస్తాన్ నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, కలికి రమేష్ రెడ్డి, సాని వెంకట రమణయ్య, సర్పంచ్ సునీల్, చల్లగిరి ప్రసాద్, శివుడు రాజా గౌడ్, రాయపాటి కిరణ్, నూనె లక్ష్మయ్య, ఎంట్ర పాటి మహేంద్ర, సూరిశెట్టి నాగేశ్వరరావు, చింతల వెంకటేశ్వర్లు,మనెమా భాస్కర్ రెడ్డి, ఉడుత విజయ్, శ్రీధర్ రెడ్డి, వెంకు రెడ్డి, శానంపూడి సురేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, మండల బిజెపి అధ్యక్షులు కృష్ణారెడ్డి, అధికారులు: తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో జలజాక్షి, ఏఈలు నాయక్, ఎస్సై రాకేష్ ,పెద్ద ఎత్తున టిడిపి నాయకుడు కార్యకర్తలు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల అమలులో మరో ముందడుగు

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**ఆత్మకూరులో పండగ వాతావరణంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించిన మంత్రి**

**ఇంటింటికి వెళ్లి గ్యాస్ సిలిండర్లు అందజేసిన మంత్రి**









ఆత్మకూరు, (నవంబర్ 1), మనం న్యూస్ :గత ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని మోస్తూ.... ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణం అంబేద్కర్ నగర్లో పండగ వాతావరణంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన మంత్రి ఆనం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేశారని మహిళలకు వివరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మరో అడుగు ముందుకేసి మహిళలకు ప్రతి ఏడాది ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించనున్నట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం మిగిల్చిన 11 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూ కూడా కోట్లాది రూపాయల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టి మహిళలకు దీపావళి కానుక ప్రకటించిన మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా దీపం-1 పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్న మంత్రి, ఇప్పుడు మళ్లీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేయడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరి తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తామని, సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లోగా వినియోగదారులు చెల్లించిన డబ్బులు మొత్తం వారి ఖాతాల్లో జమ చేస్తామని మంత్రి చెప్పారు.

ఆత్మకూరు పట్టణంలో 23313, జిల్లాలో 406552 మంది వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

కోట్లాది రూపాయల ఖర్చును భరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి తమ ఆశీస్సులు అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. తొలుత గ్యాస్ సిలిండర్ల ఆటోను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ, ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## పేదలకు భరోసా ఎన్టీఆర్ పింఛన్

**కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి**

బుచ్చిరెడ్డిపాలెం, (నవంబర్ 1),మనం న్యూస్:బుచ్చి నగరపంచాయితీ పలు వార్డుల్లో నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.ప్రభుత్వం వృద్ధులుకు, వితంతువులకు దివ్యాంగులకు పెన్షన్ ఆసరాగా నిలిచిందని కమిషనర్ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా బ్యాంకులకు సెలవు కావటంతో పండుగ ముందురోజే పింఛన్ సొమ్మును సచివాలయం సిబ్బంది బ్యాంకుల నుంచి డ్రా చేసుకున్నారు. శుక్రవారం ఉదయం 5 గంటల నుంచే ఇంటింటికీ తిరిగి పంపిణీ చేయనున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో కమిషనర్ మాట్లాడుతూ వయా వృద్ధులు దివ్యాంగులకు ప్రభుత్వం బాసటగా నిలిచేందుకే పింఛన్ల మొత్తాన్ని ఎక్కువ మొత్తంలో పెంచి అందించడం జరుగుచున్నదన్నారు. లబ్ధిదారులు పింఛన్లను పొదుపు చేసుకొని అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నవంబర్లోనే కొత్తగా దరఖాస్తులు తీసుకునే అవకాశం ఉందిని ఆశాభావం వ్యక్తం చేసారు. ఆన్లైన్ ద్వారాగానీ, సచివాలయాల్లో గానీ కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు

# గ్యాస్ సిలిండర్లు పంపిణీలో ఎమ్మెల్యే వినూత్న రీతి

(మొదటి పేజీ తరువాయి)



అన్నారు. కట్టెల పొయ్య మీద వండుకొని అనారోగ్యం పాలవకూడదని సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. కావలి నియోజకవర్గం లో మొత్తం 1,00,748 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. లబ్ధిదారులకు నవంబర్ నుండి మార్చి లోపు ఒక సిలిండర్, ఏప్రిల్ నుండి జులైలోపు రెండవ సిలిండర్, ఆగస్టు నుండి నంబర్ వరకు మూడో సిలిండర్ లను ఉచితంగా పొందవచ్చునని ఆయన తెలియజేశారు. లబ్ధిదారులు గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో గ్యాస్ సబ్సిడీ ప్రభుత్వం లబ్ధిదారులు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామంలోని సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, స్మశానానికి, పొలానికి దారులు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపెంట రోడ్డును త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. రామాయపట్నం పోర్టుతో యువతకు భారీగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ తో మత్స్యకార యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. చంద్రబాబు పాలన రామ రాజ్యంను తలపిస్తుందని, వర్షాలతో చెరువులు జలకళన సంతరించుకున్నాయని అన్నారు. చిట్టచివరి ఎకరా వరకు నీటిని అందించే బాధ్యత నేను తీసుకుంటానని నిర్భయంగా ప్రతి ఒక్కరూ పంటలు వేసుకోవచ్చు అని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల కొరకు ఎలాంటి దరఖాస్తులు చేసుకోనవసరం లేదని ఆయన అన్నారు. లబ్ధిదారులకు ఏమైనా సలహాలు ఫిర్యాదులు చేయవలసినట్లయితే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయ వచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఆర్డీవో వంశీకృష్ణ, కావలి ఎంపిడిఓ శ్రీదేవి, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఏఎస్సో రవి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లాలో నూరు శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలి: కలెక్టర్

నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో నూరుశాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం నగపాలక సంస్థ పరిధిలోని36వ డివిజనల్ బట్వాడి పాలెంలో జిల్లా కలెక్టర్ వృద్దులకు,వితంతువులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉదయం9గంటలకు 60శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో సాయంత్రానికి నూరు శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెన్షన్ల దారులను ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు ఏ విధంగా ఉపయోగించు టున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3న జిల్లా సమీక్షా మండలి సమావేశం

నెల్లూరు, మనం న్యూస్: రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఎన్ యం డి ఫరూక్ ఈనెల 3 వ తేది ఆదివారం నెల్లూరు జిల్లాకు విచ్చేయ నున్నారు. ఆదివారం నంద్యాల నుండి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 10 గంటలకు నెల్లూరు చేరుకుని, జెడ్పి సమావేశ మందిరంలో జరిగే జిల్లా సమీక్షా మండలి సమావేశంలో పాల్గొంటారు. 12.30 నుండి 2 గంటల వరకు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉంటారు.అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు మైనార్టీ సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. 3 గంటల నుండి 4 గంటల వరకు వివిధ వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులతో సమావేశమై 4:30 గంటలకు తిరిగి రోడ్డు మార్గంలో నంద్యాల కు వెళతారు.

## పార్టీ కార్యకర్తలు పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే



కావలి, మనం న్యూస్: అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురు టిడిపి కార్యకర్తలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. తుమ్మలపెంట గ్రామానికి చెందిన ఉప్పాల మహేష్, వాయిల శెట్టి అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బరితెగించి మాట్లాడుతున్న కాకాణిపై చర్యలు తీసుకోండి

**వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేసిన తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు**







వెంకటాచలం, (నవంబర్ 1),మనం న్యూస్ :వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలతో సర్వేపల్లిని భ్రష్టుపట్టించి ప్రజల చీత్కారానికి గురైన మాజీ కాకాణి గోవర్ధన్ రెడ్డి నోటికి అడ్డూఅదుపు లేకుండా పోతోంది అని తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమనాయుడు అన్నారు. నాలుగో సారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న నారా చంద్రబాబు నాయుడిని ఆయన గాడిద మీద ఊరేగిస్తారట, అడ్డగోలు ఆరోపణలు చేయడం, నోటికొచ్చినట్టు మాట్లాడటం కాకాణికి అలవాటుగా మారింది అని తెలిపారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాం అని ఆయన పేర్కొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుందాం

**కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి**



బుచ్చిరెడ్డిపాలెం, (నవంబర్ 1),మనం న్యూస్:బుచ్చి నగరపంచాయితీ కార్యాలయం నందు నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో సిబ్బంది కార్మికులు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన త్యాగాన్ని గుర్తుకు చేసుకుని అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుందాం అన్నారు .రాష్ట్ర సాధన లో ఆయన త్యాగాన్ని గుర్తుకు చేసారు.తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టిశ్రీరాములు 53 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరులయ్యారన్నారు. ఆయన ప్రాణ త్యాగం ఫలితంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైందన్నారు.



## అమరజీవి పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి అర్పించిన మేయర్ స్రవంతిజయవర్ధన్

నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్): ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ శుక్రవారం పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ ఈ రోజు ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఆరాధ్యులు తెలుగు ప్రజల కోసం, ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన వారు అమరజీవి పొట్టిశ్రీరాములు అని తెలియజేశారు. ఈ రోజు వారు చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ వారికీ ఘన నివాళి అర్పించడం జరిగింది అన్నారు. ఈ రోజు యువత పొట్టిశ్రీరాములు చూపిన మార్గాన్ని ఆచరించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ స్రవంతి జయవర్ధన్ వెంట గిరిజన సంఘం చైర్మన్ బత్తిన శేఖర్, మాజీ అట్రాసిటీ సభ్యులు చౌటూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి ప్రాణత్యాగం...మన ఆంధ్రరాష్ట్రం

**రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**నెల్లూరులో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్ ) అమరజీవి ప్రాణత్యాగం..మన ఆంధ్రరాష్ట్ర మని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని... నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి శుక్రవారం మంత్రి నారాయణ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.

## కరెంటు మోటార్ల దొంగలు అరెస్ట్

**రెండు స్టేషన్లో ఎస్సైలు సిబ్బందికి రివార్డులు అందజేత**



ముత్తుకూరు, (నవంబర్ 1),మనం న్యూస్: రైతుల పంట పొలాల్లో ఉన్న కరెంటు మోటార్లను దొంగతనం చేసిన ఏడు మంది ముద్దాయిలను, ఇద్దరు జు వనైల్స్ లను అరెస్ట్ చేసినట్టు జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్య తెలిపారు. శుక్రవారం ముత్తుకూరు పోలీస్ స్టేషన్ లో దొంగిలించిన కరెంటు మోటార్లను, వాటిని తీసుకొని వెళ్లేందుకు ఉపయోగించిన ఆటో, మూడు బైక్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలకు మోటార్లు ఏర్పాటు చేసుకోవాలంటే అనేక కష్టాలు పడతారని, అలాంటి వారి మోటార్లను దొంగిలించడం విచారకరమన్నారు. ఈ మోటార్లు దొంగతనం చేసిన వారి వద్ద నుండి 43 విద్యుత్తు మోటార్లు, వాటి విలువ 870 వేల రూపాయలు ఉంటుందని, అలాగే నేరం చేయుటకు ఉపయోగించిన ఆటో మూడు బైకుల విలువ సుమారు రెండు లక్షల 80 వేల రూపాయలు మొత్తం వెరసి 11 లక్షల 50 వేల రూపాయలు ప్రాపర్టీ ఉంటుందని ఆమె తెలిపారు. వీటిని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకుందామని ఆమె తెలిపారు. ఈ దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ముత్తుకూరు ఎస్సై విశ్వనాథరెడ్డిని, కృష్ణపట్నం పోర్టు ఎస్సై శ్రీనివాసులు రెడ్డిని, రెండు స్టేషన్లో ని పోలీసు సిబ్బందికిఆమె రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన రాజగోపాల్ రెడ్డి



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్)నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం శు భాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా నియమితులైన ప్రశాంతి రెడ్డి తో పాటు పార్లమెంటులో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ, కన్సల్టేటివ్ కమిటీ ఫర్ ఎక్స్ టర్నల్ ఎఫైర్స్ సభ్యులుగా నియమితులైన వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి కి సర్వేపల్లి టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## నిత్యావసరాలు అందజేసిన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

**హర్షం వ్యక్తం చేసిన పందులు కమ్యునిటి ప్రజలు**

**ఎమ్మెల్యే సహకారంతో త్వరలో అందరికీ ఇళ్ల స్థలాలు**



బుచ్చిరెడ్డిపాలెం ,(నవంబర్ 1),మనం న్యూస్: బుచ్చి నగరపంచాయితీ గాంధీనగర్ మార్కెట్ ప్రాంతంలో తరలించి ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు కార్యాలయంలొ బస చేయుచున్న. పందులు కమ్యునిటి కుటుంబాలను కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి వారికి అందుతున్న ఆహరం త్రాగునీరు ఇతర సదుపాయాలు గురించి ఆరా తీశారు.అనంతరం వారితో కలిసి సంపక్తి భోజనాల్లో పాల్గొన్నారు.తదుపరి 30 కుటుంబాలకు బియ్యం నిత్యావసరాలకు ఆర్థిక సహయం అందజేశారు.ఎవరు అధైర్య పడొద్దు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హమీతో త్వరలోనే తహశీల్దార్ తో చర్చించి అందరికీ నివాస స్థలాలు ఏర్పాటు చేస్తామన్నారు.దింతో పందులు కమ్యునిటి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు వరం... దీపం 2.0




**ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబునాయుడు**

**దీపం 2.0 పథకాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ**

నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా సుపరిపాలన సాగిస్తున్నారని..., అయితే గత ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి అందినకాడికి అన్నీ తాకట్టు పెట్టి సుమారు 10 లక్షల కోట్ల రూపాయల మేర అప్పులు చేయడంతో ఖజానా ఖాళీ అయిపోయిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తనదైన శైలిలో ప్రసంగించారు. నెల్లూరు 9వ డివిజన్‌లో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని మంత్రి అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. దీపం 2.0 పథకానికి అర్హులైన వారందరికీ ఉచితంగా సిలిండర్లను పంపిణీ చేశారు. గ్యాస్ బండిని జెండా ఊపి ప్రారంభించారు. లబ్ధిపొందిన వారితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో పరిపాలన ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రతినిత్యం రాష్ట్ర ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించారని తెలిపారు. ఉదయం లేస్తే... రాత్రి పడుకునేవరకు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి ఉండేదన్నారు. అరెస్ట్, జైల్లో పెట్టడమే పనిగా గత ప్రభుత్వ పాలన సాగిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉంటున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని మంత్రి తెలిపారు. ఆ క్రమంలోనే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పెంపు జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వపాలనలో జగన్ ఖజానాను ఖాళీ చేయడంతో అప్పులే మిగిలాయని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా ముందుకెళుతున్నారని చెప్పారు. ప్రజలకు మాటిచ్చాం కాబట్టి... ఇచ్చిన మాటను తప్పకుండా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే సంక్షేమంతో పాటు రాష్ట్ర డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. డెవలప్‌మెంట్ లేకపోతే యువతకు భవిష్యత్ లేదన్నారు. ఇండస్ట్రీస్ వస్తే యువతను ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. సంక్షేమ పథకాల్లో భాగంగా పెన్షన్ల పెంపు చేశారని, అదేవిధంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలను నెల్లూరు ప్రజల తరపున తెలియజేస్తున్నామన్నారు.

దీపం 2.0 ద్వారా నెల్లూరు జిల్లాలో 4,06,552 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. నెల్లూరు అర్బన్‌లో 61,143 మందికి ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని మంత్రి తెలియజేశారు. ఈ పథకం కింద ప్రతి నాలుగు నెలలకొకసారి ఒక సిలిండర్ ఉచితంగా లభిస్తుందన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత మీరు డబ్బు కట్టి సిలిండర్ తీసుకున్న 24 నుంచి 48 గంటలలోపు తిరిగి నగదు పొందవచ్చని తెలిపారు. ఏడాదిలో మూడు దఫాలుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో ఉచిత బస్ ప్రయాణం కూడా కల్పిస్తామని, అదేవిధంగా చదువుకునే ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు అందిస్తామని, రైతులు, మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి 10 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని తీవ్రస్థాయిలో మంత్రి నారాయణ మండిపడ్డారు. రాష్ట్రంలో అందివచ్చిన అన్నింటిని తాకట్టు పెట్టిన దౌర్భాగ్యపు పాలన జగన్ చేశారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా పాలన సాగిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో అనూహ్యంగా 74 వేల మెజార్టీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేలా పరిపాలన సాగిస్తానని మంత్రి తెలిపారు. నెల్లూరులో ఆగిపోయిన పథకాలన్నింటిని పునఃప్రారంభిస్తామని చెప్పారు. ప్రధానంగా అండర్‌గ్రౌండ్‌డ్రైనేజి, తాగునీటి పథకాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామన్నారు. అదేవిధంగా పార్కుల డెవలప్‌మెంట్, నగరంలో పలుచోట్ల డ్రైన్లు, రోడ్ల నిర్మాణాన్ని చేపడుతుమని తెలిపారు. ఇందుకోసం విరివిగా నిధులను మంజూరు చేయిస్తున్నట్లు తెలియజేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, ఆర్డీవో అనుష, డీఎస్‌వో వెంకటరమణ, సివిల్‌సప్లై డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, నుడా మాజీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ అనురాధ, తదితరులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి

**ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి**



నెల్లూరు,మనం న్యూస్: రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ కామాక్షి దేవి ఆర్య వైశ్య నాయకులు చీదేళ్ళ కిషన్, పొత్తూరి సాయిజి.గిరీష్ ఆధ్వర్యంలో శుక్రవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వై సి పి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డినెల్లూరు రాంజీ నగర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి నగర ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. . ఈ సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను వారు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చెపట్టి.. ప్రాణ త్యాగం చేశారని తెలిపారు.ఆ మహనీయుడు కృషి ఫలితంగానే తెలుగు వారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో 8 వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షిదేవి,కిషన్, సాయి, గిరీష్, పెర్నేటి కోటేశ్వర రెడ్డి, ఉమా రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు శేష సాయి, తౌఫిక్, కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జమిలికి సిద్ధం కావాలని కాకాణి పిలుపు

**వెంకటాచలం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన కాకాణి**





సర్వేపల్లి ,(నవంబర్ 1) మనం న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలంలోని కసుమూరు, శ్రీరామపురం గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి కసుమూరులో ఇటీవల ప్రమాదానికి గురైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పఠాన్ హుసేన్ ను, అనారోగ్యానికి గురైన షేక్ ఇలియాజ్ ను, ఇటీవల అనారోగ్యానికి గురైన శ్రీరామపురం గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ నాయకులు నెల్లూరు రవీంద్ర నాయుడు సతీమణి సుధమ్మను పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , "ఒక దేశం - ఒక ఎన్నికలు"విధానాన్ని ముందుకు తీసుకుని వెళ్తున్నామని ప్రకటించిన నేపథ్యంలో, 2026 సంవత్సరంలోనే సార్వత్రిక ఎన్నికలు జరగవచ్చు.దఆంధ్ర రాష్ట్రంలో ఏనాడూ ఎన్నికలు జరిగినా, నెల్లూరు జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఒక్క తాటిపైకి వచ్చి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహకరించాలి అని అన్నారు కూటమి ప్రభుత్వం 5 నెలల కాలంలోనే, పాలనలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందడంతో ప్రజలలో పెద్ద ఎత్తున వ్యతిరేకత కనబడుతుంది అని పేర్కొన్నారు

కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది అని తెలిపారు

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమికి మద్దతుగా ఓటు వేసి మోసపోయామని, ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, అతి తక్కువ కాలంలోనే మాట్లాడుకోవడం మంచిదన్నారుకూటమి ప్రభుత్వంలో మాఫియాలు రాజ్యమేలుతున్నాయి తప్ప, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదు. సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మద్యం మాఫియా, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, బూడిద మాఫియా, మట్టి మాఫియా, రియల్ ఎస్టేట్ మాఫియాలు, విచ్చలవిడిగా చెలరేగిపోతున్నాయి అని అన్నారు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఎవ్వరికీ ఎక్కడ కష్టం వచ్చినా, అండగా నిలబడుతాంజిల్లాలో ఎక్కడ పర్యటించినా, విశేషంగా ఆదరిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# అక్క చెల్లెమ్మలకు దీపావళి కానుక

**సూపర్ సిక్స్ అమలుతో విపక్షం ఆరోపణలకు చెక్**
**ప్రతి నాలుగు నెలలకో సిలెండర్ బుక్ చేసుకోవచ్చు**

**సిలిండర్ ఇంటికి చేరిన 48 గంటలలో లబ్ధిదారులుసబ్సిడీ అకౌంట్ లో జమ అవుతుంది .**

**అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి ఘన నివాళులు.**







-ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
కోవూరు ,(నవంబర్ 1),మనం న్యూస్:

అక్క చెల్లెమ్మలకు ఉచిత సిలెండర్ల యివ్వడం ద్వారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . కోవూరు మండల కార్యాలయ ఆవరణలో ఉచిత సిలెండర్ల పంపిణి కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ప్రాణ త్యాగం చేసి తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట ఖజానా పై 2 వేల 684 కోట్ల రూపాయల భారం పడుతున్నా.. పేద మధ్య తరగతి వర్గాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అక్క చెల్లెమ్మలకు దీపావళి కానుకగా ఉచిత సిలెండర్లు అందచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టంలో దాదాపు కోటి 55 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం ద్వారా లబ్ది పొందుతారన్నారు. పొదుపు సంఘాల ద్వారా రాష్టంలో చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు కృషి చేశారన్నారు. రాష్టంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు 1999లో దీపం పథకాన్ని ప్రారంభించి అప్పట్లో దీపం పథకం ద్వారా పేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించారన్నారు. 25 ఏళ్ల తర్వాత అదే సంకల్పంతో దీపం 2 పథకాన్ని ప్రారంభించి గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందచేసి పేదలకు ఆడుకుంటున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన దీపం-2 పథకం ద్వారా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ దీపం 2 లబ్దిదారులు ఏడాదికి మూడు విడతలుగా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందవచ్చున్నారు. మొదటి ఉచిత సిలిండర్ మార్చి 31, 2025 తేదీ వరకు బుక్ చేసుకోవచ్చని రెండవ సిలిండరు 31 జూలై 2025, వరకు మూడవ సిలిండర్‌కు 30 నవంబరు 2025 తేదీ వరకు బుకింగ్ చేసుకోవచ్చని దీపం 2 విధి విధానాలను ఆమె ప్రజలకు వివరించారు. గ్యాస్ సిలిండర్ ఇంటికి చేరిన 48 గంటలలో లబ్ధిదారులు సిలిండర్ కు చెల్లించిన డబ్బులు తిరిగి మీ ఖాతాలలో జమ అవుతాయన్నారు. అనంతరం లబ్దిదారులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గ్యాస్ సిలెండర్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బా, డిప్యూటీ తహసీల్దార్ నాజర్, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపిపి తుమ్మల పార్వతి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి వెంకటరమణమ్మ, వేగూరు సర్పంచ్ అమరావతి, అశోక్ రెడ్డి, బాలరవి, చెరుకూరు మహేష్, లక్ష్మి నరసింహ రెడ్డి, సాలూరి వెంకటేశ్వర్లు, అన్నెం వంశీకృష్ణ, జహంగీర్,జమీర్, ఫిరోజ్, నాగరెడ్డి హరి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.